ఆదర్శను కరీంనగర్ శిశుగృహకు తరలింపు

మన తెలంగాణ / సిరిసిల్ల ప్రతినిధి : అత్యంత దురదృష్టకరపరిస్థితుల్లో 37 రోజుల క్రితం సిరిసిల్ల పాతబస్టాండ్ వాష్‌రూమ్‌లో దొరికిన పసికందు ఆదర్శను అధికారులు కరీంనగర్ శిశుగృహకు తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులు సిరిసిల్ల పాత బస్టాండ్ వాష్‌రూమ్‌లో 23.04 .2026 గురవారం రోజు రాత్రి ఆడ శిశువును వదిలి వెళితే స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు ఆడ శిశువును ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించారు. పాప దొరికి నప్పుడు 1500 గ్రాములు మాత్రమే ఉండగా ఆసుపత్రి సిబ్బంధి, అధికారులు చూపిన ఆదరణ ప్రేమతో 37 రోజుల్లో కోలుకుని 2700 గ్రాముల బరువుకు పెరిగింది. పాప ఆరోగ్యం నిలకడగా ఉండటంతో శుక్రవారం రాత్రి పాపను ఆసుపత్రినుండి డిశ్చార్జి చేసి కరీంనగర్ శిశు గృహకు తరలించారు. పాపను తరలించే ముందు పాపకు ఆదర్శ అని నామకరణం కూడా చేశారు.అధికారులు, ఆసుపత్రి సిబ్బంధి మానవత దృక్పథంతో వ్యవహరించడంతో ఆదర్శ భవిష్యత్తు వైపు అడుగులు వేయడానికి ముందుకు సాగుతోంది.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

మన తెలంగాణ/ ధర్మారం: ఖిలావనపర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇ ళ్లను ఎంపీడీఓ వేముల సుమలత శనివారం నాడు పరిశీలించారు. గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య, కార్యదర్శి వార్డు సభ్యులతో కలిసి నూతన ఇళ్ళ నిర్మాణాన్ని పరిశీలించి పనులు జరుగుతున్న తీరు, బిల్లులు చెల్లింపుల విషయమై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తవ్విన ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డ్స్ లను తనిఖీ చేశారు. ఎన్ ఆర్ఈజీఎస్ పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మోతె కనకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కాశిపాక రాజయ్య పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ ఎస్ఐని సన్మానించిన సాహితీ వేత్తలు

మన తెలంగాణ/మంచిర్యాల ప్రతినిధి: రక్షణ శాఖలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన దభా భాస్కర్‌రావ్ ను సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి శ్రీనాథ్‌గౌడ్ మాట్లాడుచు భాస్కర్‌రావ్ రక్షణ శాఖలో విధులు నిర్వహిస్తు భాద్యతాయుత సేవలను అందించడం జరిగిందన్నారు. ఆయన ప్రవృత్తి సాహిత్యానికి అత్యంత సమీపంగ ఉంటుందన్నారు. ఆయన ఉద్యోగ పరంగ మాత్రమే కాకుండా సాహితి వేత్తగా, సాహితి పిపాసిగా, సాహితి పోషకుడిగా, సాహిత్యాభిమానిగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ కళా సాహిత్య సంస్థలతో పాటు, విద్యాపీఠాలతోను ఆయనకు సన్నిహిత అనుబందం ఉందన్నారు. అనేక అద్యాత్మిక సంస్థలు, పీఠాధిపతులతో సత్సంబందాలు కలిగిన వ్యక్తి భాస్కర్‌రావ్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితి వేత్త డాక్టర్ దాసరి శ్రీనిథ్‌గౌడ్, సాహిత్య సంరక్షణ సమితి ప్రదాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, గొల్లపల్లి బ్రహ్మయ్యచారి, ఎలకపల్లి మల్లేష్, దుర్గం రాజేశింగగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీధర్ బాబు

- సుడా చైర్మన్ కోమటిరెడి నరేందర్ రెడ్డి

మన తెలంగాణ/కరీంనగర్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు శనివారం కరీంనగర్ నగరంలోని ఇందిరా చౌక్‌తో పాటు పలు ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు నాయకులతో కలిసి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మా నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ప్రతి కార్యకర్తకు 'అన్నా' అని పిలిస్తే 'నేను ఉన్నా' అని పలికే దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని నగరంలోని దాదాపు 70 ప్రాంతాల్లో కార్యకర్తలు ఘనంగా నిర్వహిస్తున్నర న్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా సేవలందించి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారని తెలిపారు.. తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయునిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మంత్రిగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు .భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆయనకు మరెన్నో గొప్ప పదవులు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో కాంగ్రెస్ నేత వీర దేవేందర్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ తో కలిసి కేక్ కట్ చేసి రాగి జవా పంపిణీ చేసారు, అంబేద్కర్ స్టేడియంలో గుడిపాటి రమణ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియం వాకర్స్ కేక్ కట్ చేశారు. పాలిటెక్నిక్ వెటర్నరీ కాలేజీ గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగం తో కలిసి వెటర్నరీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కార్పొరేటర్ పడిశెట్టి వసంత భూమయ్య ఆధ్వర్యంలో కోతి రాంపూర్ లోని లోని గిద్దెపెరుమాళ్ళ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్ ఆధ్వర్యంలో కోర్ట్ సర్కిల్ లో కేక్ కట్ చేశారు. గాంధీ రోడ్డులోని వృద్ధులు వికలాంగుల ఆశ్రమంలో అసంపల్లి వాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు, కరీంనగర్ బస్టాండ్ ఎదుట ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణి చేశారు. మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గలో మైనారిటీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూల చదర్ సమర్పించారు. మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నాగుల సతీష్ ఆధ్వర్యంలో కమన్ వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. మైనారిటీ వైస్ చైర్మన్ కలియుముద్దీన్ ఆధ్వర్యంలో కశ్మీర్ గడ్డలోని రైతు బజార్ వద్ద కేక్ కట్ చేశారు. పై కార్యక్రమాలలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నిహాల్, దిండిగాల మధు, వేల్పుల వెంకటేష్, గోపు మల్లారెడ్డి, కంరుద్దీన్ బషీరుద్దీన్, గంగుల దిలీప్, అమీర్, అబ్దుల్ బారి, ఫజల్, మాదాసు శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్, కుంభాల రాజకుమార్, జొన్నల రమేష్, షబానా, వరదాల లింగమూర్తి, మూల కృష్ణారెడ్డి, హస్త పురం రమేష్, గ్రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హస్త పురం తిరుమల, జమీల్ ఖాన్, శిల్ప, తోట అంజయ్య, మాలోతు మహాలక్ష్మి , నూనె గోపాల్ రెడ్డి, స్వప్న శ్రీ, హైమద్, అజ్మత్, కూన దామోదర్, పోరండ్ల రమేష్, లాయక్, గడప శ్రీనివాస్, జి ఎస్ ఆనంద్, బషీరుద్దీన్, ఖలీముద్దీన్, అందశంకర్, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల రోడ్లపై కంకర టిప్పర్ల రాజ్యం

- దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలిత శూన్యం

మన తెలంగాణ/ కౌటాల: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో స్టోన్ క్రషర్ల నుంచి అధిక లోడుతో రాకపోకలు సాగిస్తున్న కంకర టిప్పర్లు ప్రజలకు శాపంగా మారాయి. మండల కేంద్రంతో పా టు గ్రామ శివార్లలోని రహదారులపై రో జూ టిప్పర్లు దూసుకెళ్తుండటంతో దుమ్ము, ధూళి మబ్బులు కమ్ముకుంటున్నాయి. కంకర రాళ్లు రోడ్లపై చిందరవందరగా పడిపోవడంతో ద్వి చక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

అధిక బరువుతో నడుస్తున్న ఈ టిప్పర్ల కారణంగా కొత్తగా వేసిన రోడ్లు కొద్ది రోజుల్లోనే గుంతలమయమవుతున్నాయని మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కౌటాల మండల కేంద్రంలోని ఇరుకు రహదారులపై భారీ కంకర లారీలు ఎదురెదురుగా వస్తే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ధర్నాలు చేసినా మారని పరిస్థితి

ఈ సమస్యపై పలుమార్లు గ్రామస్తులు ఆందోళనలు చేపట్టినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. క్రషర్ల చుట్టుపక్కల రైతులు కూడా టిప్పర్ల రాకపోకలను అడ్డుకుని నిరసన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే అప్పటికప్పుడు అధికారులు వచ్చి హామీలు ఇచ్చి వెళ్లిపోతున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.

దుమ్ముతో ఆరోగ్య సమస్యలు

టిప్పర్ల నుంచి ఎగిసిపడుతున్న దుమ్ముతో రహదారుల వెంట ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రాత్రివేళల్లో వేగంగా వెళ్తున్న టిప్పర్ల కారణంగా శబ్ద కాలుష్యం కూడా పెరిగిందని అంటున్నారు.

"రోడ్లు బాగుచేస్తే మళ్లీ ధ్వంసం"

ప్రస్తుతం ప్రభుత్వం కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతుండగా, అధికలోడుతో తిరిగే కంకర టిప్పర్ల వల్ల మళ్లీ రోడ్లు ధ్వంసమవుతున్నాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికలోడ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న టిప్పర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల డిమాండ్లు

అధికలోడుతో తిరిగే టిప్పర్లపై కఠిన చర్యలు
స్టోన్ క్రషర్లకు సమయపాలన నిబంధనలు
రోడ్లపై నీళ్లు చల్లి దుమ్ము నియంత్రణ
గ్రామాల్లో స్పీడ్ పరిమితులు అమలు
రవాణా శాఖ, పోలీసుల సంయుక్త తనిఖీలు

"ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది" అని మండలవాసులు హెచ్చరిస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి: కలెక్టర్

మన తెలంగాణ / సిరిసిల్ల ప్రతినిధి : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంధి వ్యవహరించాలని కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆకస్మిక తనఖీ చేశారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులు, వారి బంధువులతో కలెక్టర్ మాట్లాడారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.రోగులకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంధి వ్యవహరించాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో సేవలు రోగులు సంతృప్తి చెందేలా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రవీణ్, వైద్యులు సంతోష్, సుమన్,తహసిల్దార్ మహేష్,కమీషనర్ ఖాదర్ పాష తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను కాల్చితే.. రూ. 25వేల జరిమానా

మన తెలంగాణ/వెల్గటూర్: వ్యవసాయ శాఖ,రక్షణ శాఖ, అటవి శాఖ, పర్యావరణ పరిరక్షణ శాఖ అధికారులు ఎన్ని సూచనలు చేసిన ను రైతులు వరి కోయ్యలను, పంట వ్యర్థాలను ఇష్టారాజ్యం గా కాల్చడం అధికారుల సూచనలు అరణ్యరోధనా గా మిగులు తున్నాయా?ప్రభుత్వ నిబంధనల అమలు లోపమా? అని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో పశవులు ,గేదలు తగ్గు ముఖం పట్టడం తో అన్నదాతలు చేసేది ఎమిలేక పంటల చొప్పను, వరి గడ్డిని ఇంటికి తెచ్చేందు కు ఆశక్తి చూపక పంట పోలాలల్లో నిప్పు పెట్టి చేతులు దులుపు కుంటున్నారు. నిత్యం వ్యవసాయాధికారులు.రక్షణ శాఖ అధికారులు ,అటవి శాఖ అధికారులు, పర్యావరణ పరిరక్షణ శాఖ మండల కేంద్రాల్లోను,ఎదోక గ్రామం లో ను రైతుల కు వ్యర్థాలను,పంట కోయ్యలను కాల్చవద్దని ఎన్ని సూచనలు చేసినను అరణ్యరోధనగా మిగులుతుందని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పోలాల్లోని వ్యర్థాలను, వరి కోయ్యలను కల్చడంతో వాతావరణ సమతుల్యలో మార్పులు వచ్చి భూమిలోని సారం దెబ్బతింటుందని .మళ్ళి వేసే పంటకు తీవ్రముప్పు చెంది భూమిలో వానపాములు జీవ ఎరువుల ను అందిచే క్రిమికీటకాలు అంతరించి పోనున్నాయని అధికారుల తెలియజేసినను వారి మాటలు శూన్యం లో కలుపుతున్నాయా? నిత్యం గ్రామాల్లో రైతులు పంటపోలాల వ్యర్థాలను వరికొయ్యలను కాల్యుతూనే ఉన్నారు. పర్యావరణ శాఖ ద్వారా వరి పంట వ్యర్థాలను, ఇతర వ్యర్థాలను బహిరంగం గా కాల్చడం జిఓ ఎం.ఎస్ నెం. 27 ,తేది 10.07.2017 ప్రకారం పూర్తిగా నిషేధించబంది .బహిరంగంగా సాధరణ వ్యర్థాలను కాల్చితే పర్యావరణ పరిహారం గా రూ.5000లు, భారీ స్థాయిలో వ్యర్థాలు కాల్చితే పర్యావరణ పరిహారగా రూ. 25000 ప్రభుత్వ నిబందనలు ఉన్నాయి. ఈ జరిమాలనాలను వ్యర్థాలను కాల్చిన వ్యక్తులు, సంబంధిత సంస్థల పై విధించబడుతాయనే నిబందనలు ఉన్నాయి. ప్రభుత్వ నిబందనలను కఠినంగా అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విపలం కావడం దీనికి నిదర్శం గా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. వ్యర్థాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరుగుతుంది,మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూసుతుంది,నేలలోని పోషకాలు నష్టపోతాయి,ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు నశిస్తాయి,వాతావరణ మార్పులు ఏర్పాడుతాయి యని , వ్యర్థాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలి,నేల సారవంతం పెరుగుతుందని,నేలలో తేమ నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, ఎరువుల ఖర్చు తగ్గుతుందని, మంచిదిగుబడి... మంచి ఆదాయం వస్తుందని రైతులకు అవగహన కల్పించ వలసిన భాధ్యత ప్రభుత్వ అధికాలు పైన ఉండాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

మన తెలంగాణ/అసిఫాబాద్ ప్రతినిధి: ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారిగా జూన్ 1న జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం డిసిసి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా తో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వెనుకబడిన కొమురం భీం జిల్లాను అభివృద్ధి చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి జిల్లాకు రానున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పివిజిటీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల మంజూరు కోసం కృషి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు. సీఎం పర్యటనలో భాగంగా జూన్ 1న కేరమేరీ మండలం కొల్లం కొఠారి గ్రామంలోని 28 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడంతోపాటు కోలం గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకి కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కొమురం భీం జిల్లా నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల ఆసరా పెన్షన్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తారిక్, భీమ్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదవేణి మల్లేష్, కార్యదర్శి శంకర్, నాయకులు దీపక్ ముండే , గాజుల జక్కయ్య, వాసుదేవ్, తిరుపతి,మురళి తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

మన తెలంగాణ/ ధర్మారం: పౌరహక్కుల దినోత్సవాన్ని ఖిలవనపర్తిలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతే కనకయ్య మాట్లాడుతూ కులవివక్ష,అ ంటరానితనం ,అసమానతలులేని సమాజం రావాలనీ, ఊరంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని కోరారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను, హక్కులను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ఎదగాలని, సామాజిక అసమానతలు తొలగించి సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు జెంగిలి గట్టుస్వామి, గ్రామ రెవెన్యూ అధికారి పావని, కార్యదర్శి మారుతి, ప్రజలు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు

మన తెలంగాణ/నెన్నెల: మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలపై మండల టాస్క్ ఫోర్స్ టీమ్ అధికారులు శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. రాబోయే వ్యవసాయ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందేలా చూడడం, రైతులకు నాణ్యమైన ఇన్పుట్ లు అందుబాటులో ఉండేలా చూడడానికి ఈ తనిఖీలు నిర్వహించినట్టు వ్యవసాయ అధికారిని సృజన తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ టీమ్ అధికారులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

వడదెబ్బతో ఇద్దరు మృతి

మన తెలంగాణ / దండేపల్లి : దండేపల్లి మండలం రాజుగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని జైతుగూడ గ్రామానికి చెందిన ఆత్రం రాజేష్ (50) వడదెబ్బతో మృతి చెందినట్లు ఎస్సై తహసోద్దీన్ తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్ర కారం వివరాలు ఇలా ఉ న్నా యి. ఆత్రం రాజేష్ కూలిపని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. యదావిధిగా శుక్రవారం ఉదయం 8 గంటలకు కూలి పనికి వెళ్లాడు. కూలి పని చేసిన అనంతరం తిరిగి సాయంత్రం 5 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి రాగానే నీరసంగా ఉందని ఇంట్లో చెప్పాడు. వడదెబ్బ సోకిందని, పని చేస్తుండగా మూడు సార్లు వాంతులు, విరోచనాలు అయ్యాయని ఇంట్లో పడుకున్నాడు. భార్య సుజాత కుటుంబ సభ్యులు కలిసి చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. రాజేష్ బాత్రూంకు వెళ్లి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే భార్య, బంధువులు వైద్య చికిత్స కోసం లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి రాజేష్ మృతి చెందాడని తెలిపారు. భార్య సుజాత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తహసోద్దీన్ తెలిపారు.

కోనరావుపేట : మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఉపాధిహమీ కూలి శేఖ్ హైదర్ (56) వడదెబ్బకు శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. శుక్రవారం హైదర్ ఉపాధి హమీ పనులకు వెళ్లి వచ్చిన తరువాత అస్వస్తతగా ఉందనడంతో ఆయన భార్య మున్నిబి ఆయనను ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లింది. శనివారంతెల్లవారుజామున హైదర్ మృతి చెందినట్లు ఆమె తెలిపింది. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కౌన్సిలర్ కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ నివాళి

మన తెలంగాణ / సిరిసిల్ల ప్రతినిధి : సిరిసిల్ల మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి అధ్యక్షతన ప్రారంభమై వాయిదా పడింది. శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో శనివారం మున్సిపల్ కార్యాలయంలో కాసర్ల పద్మకు చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి, కమీషనర్, కౌన్సిలర్లు, సిబ్బంధి కాసర్ల పద్మ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రారంభించి కాసర్ల పద్మ ఆకస్మిక మృతికి సంతాపసూచకంగా వాయిదా వేశారు.

पंजाब नैशनल बैंक punjab national bank
ARMB హైదరాబాద్: ప్లాట్ నెం.3, మొదటి అంతస్తు, రీజెన్సీ ప్లాజా, ఇంటి నెం. 7-1-450/RP/3/1/A, మైత్రి విహార్ ఏరియా, అమీర్‌పేట్, హైదరాబాద్ 500 016
ఇ-మెయిల్: cs4732@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్

లాట్ నం.	బ్రాంచ్ పేరు రుణగ్రహీత పేరు & చిరునామా, ఖాతా	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ /యజమాని పేరు (ఆస్తి(లు)/తనఖాదారులు)	ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం రావలసిన బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా ప్రకటన తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛన (ప్రాయంగా/ భౌతికముగా/ నిర్మాణాత్మకముగా	ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది / సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు
1	[illegible] హైదరాబాద్-500033. [illegible]	[illegible]	ఎ) 16.09.2020 బి) రూ. 10,11,49,252.98 [illegible] + తేది: 01.04.2020 [illegible] సి) 26.04.2022 డి) భౌతిక స్వాధీనము	ఎ) రూ.3,20,40,000/- బి) రూ.32,04,000 /- సి) రూ.1,00,000/-	23.06.2026 ఉ॥ 11.00గంటల నుండి సా॥ 4.00 గంటల వరకు	[illegible]

[illegible] https://baanknet.com [illegible] 23.06.2026న ఉ.11.00 గం.లకు [illegible] https://baanknet.com & www.pnbindia.in. ను రిఫర్ చేయగలరు.

తేది: 29.05.2026, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్